క్లుప్తంగా

బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా బీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ కోరారు. మండలంలోని శివునిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన దివ్యాంగురాలు గుర్రం రజిని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక శివునిపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రూ.2వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. నిరుపేదలైన గుర్రం రజిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాలకుర్తి విశ్వనాథం, పిట్టల కుమార్, యాదగిరి, శ్రీనివాస్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

రీజినల్ లెవల్ వర్క్‌షాప్



బచ్చన్నపేట: నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన సదస్సులో జిల్లా సీఈఓ వసంత, ఎంపీడీఓ రఘురామకృష్ణ హాజరయ్యారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఐదు రాష్ట్రాలకు నిర్వహించిన రీజినల్ లెవల్ వర్క్‌షాప్‌లో వారు పాల్గొన్నారు. వీఎస్సార్ నగర్ సర్పంచ్ కోనేటి స్వామి, గంగాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఉన్నారు.

పలకల అందజేత



జనగామ: జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు ఆధ్వర్యంలో సోమవారం వేడుకలను నిర్వహించారు. మాదంశెట్టి రమేష్ చంద్ర సహకారంతో అంగన్‌వాడీ సెంటర్ పిల్లలతో కేక్‌కట్ చేసి పలకలు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. అలాగే గర్భిణులు, బాలింతలకు చికెన్ బిర్యానీతో భోజనం వడ్డించారు. సురుగు సుధాకర్, బొల్ల స్వప్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, టీచర్ మేకల రేణుక పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక

పాలకుర్తి: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్‌ఎంఎంఎస్)నకు పాలకుర్తి మండలం గూడూరు జెడ్పీఎస్ఎస్ నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం జి. వెంకటేశ్వర్లు, ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్ షిప్ ఇన్‌చార్జ్ బి.నరసింహస్వామి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎస్. మధుకర్, ఎం. శ్రీజ, కె.నితిన్‌చారి, బి.గణేష్ ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ముగ్గురిపై కేసు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బండకొత్తపల్లి రోడ్డులో పోలీసులు చేసిన వాహనాల తనిఖీలో సోమవారం రాత్రి ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సదానందం తెలిపారు. రోడ్డు నిబంధనలు విస్మరించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు అనివార్యమని చెప్పారు. వాహనదారులు ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్,హెల్మెట్ కలిగి ఉండాలన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

చిల్పూరు: గ్రామాభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పునకు ప్రజలు అందించిన సహకారం ఎంతో గొప్పదని సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్ అన్నారు. మండలంలోని నష్కల్‌లో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. త్వరలో వార్డులోన్ని అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఉప సర్పంచ్ చిర్ర రాజు కార్యదర్శి స్నేహ, మాజీ ఎంపీటీసీ స్వామి, పుల్యాల రాజు, మహేందర్, బాలస్వామి, వేమన, సంపత్, ఎల్లయ్య పాల్గొన్నారు.

'గ్రామ స్వచ్ఛత'లో భాగస్వాములు కావాలి

చిల్పూరు: గ్రామ స్వచ్ఛత ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీసీ ఎస్‌బీఎం కర్ణాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్-2 కార్యక్రమాలపై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లకు ఆయన శిక్షణ ఇచ్చారు. చిల్పూరు, జఫర్‌ఘడ్, నర్మెట ఎంపీవోలు మధుసూదన్, సుమన్, అరవింద్, చిల్పూరు, జనగామ ఐకేపీ ఏపీఎంలు ఈద రమేష్‌కుమార్, నరేందర్, ఈసీ కిరణ్‌కుమార్, సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, అరూరి ప్రణీత, లొడెం రజిత ఉన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణమెలా..?

- గుంతలమయంగా ఘన్‌పూర్-తాటికొండ రోడ్డు
- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



గుంతలమయంగా మారిన ఘన్‌పూర్-తాటికొండ రోడ్డు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రమైన ఘన్‌పూర్ శివారు తాటికొండ క్రాస్‌రోడ్డు నుంచి కొత్తపల్లి, తాటికొండ తదితర గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయంగా మారి అధ్వాన్నంగా తయారైంది. దాంతో ఈ దారి వెంట వెళ్లే వాహనదారులకు అనునిత్యం తిప్పలు తప్పడం లేదు. ఘన్‌పూర్ నుంచి తాటికొండ గ్రామం వరకు పది కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ దారి వెంట అనునిత్యం ఆర్టీసీ బస్సులు, లారీలు, వ్యాన్లు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల ద్వారా ప్రతీ రోజూ వందల సంఖ్యలో ప్రయాణికులు వెళ్తుంటారు. ఘన్‌పూర్ నుంచి కొత్తపల్లి, తాటికొండ, జీబీ తండా, జిట్టిగూడెం, ఫత్తేపూర్ తదితర గ్రామాలకు అనునిత్యం వాహనాలు నడుస్తుంటాయి. రెండేళ్ల క్రితం జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా టిప్పర్ల ద్వారా మొరాన్ని ఘన్‌పూర్‌కు తరలించడంతో బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గుంతలతో అధ్వానంగా ఉన్నరోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని, పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగినా ఎవ్వరికీ పట్టడం లేదని గ్రామస్తులు, వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. రోడ్డు గుంతలమయంగా మారినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.

గుంతల రోడ్డుతో ఇబ్బందులు



ఘన్‌పూర్-తాటికొండ రోడ్డు గుంతలమయంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఈ రోడ్డుపై గుంతల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి.

-మారపాక వసంత్, ద్విచక్రవాహనదారుడు

రోడ్డు సమస్యను పరిష్కరించాలి



రోడ్డు గుంతలమయమై పూర్తిగా దెబ్బతినడంతో ఆటో డ్రైవర్లకు తీవ్ర ఇబ్బందిగా మారింది. గుంతల రోడ్డుతో ఆటోలు దెబ్బతింటున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి ఘన్‌పూర్-తాటికొండ రోడ్డు సమస్యను పరిష్కరించాలి.

-చిక్కుడు యాకరాజు, ఆటో డ్రైవర్

ప్రజాప్రతినిధులు స్పందించాలి



గుంతల రోడ్డుతో ప్రజలకు నిత్యం తిప్పలు తప్పడం లేదు. ఘన్‌పూర్-తాటికొండ రోడ్డు సమస్యపై గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలి. సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలి.

-నలిమెల ఏలియా, ద్విచక్ర వాహనదారుడు

చిత్తశుద్ధి లేని ప్రభుత్వాన్ని గద్దె దించాలి



ఇళ్లను పరిశీలిస్తున్న ముక్కెర తిరుపతిరెడ్డి

నర్మెట: బిడ్డ మీద ఉన్న ప్రేమ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ఆడ బిడ్డలమీద లేదని.. నేతిబీర మాటలతో ప్రజలను మోసం చేస్తున్న చిత్త శుద్ధిలేని ప్రభుత్వాన్ని గద్దె దించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వెల్దండ డబుల్ బెడ్రూం ఇళ్లను పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం పరిశీలించిన ఆయన లబ్ధిదారులు, స్థానికులతో మాట్లాడారు. లిక్కర్ స్కాం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితను ఈడీ ప్రశ్నిస్తే అదేదో తెలంగాణ ఆడపడచులకు అవమానం జరిగినట్లుగా గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ మహిళలపై జరుగుతున్న దాడులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అర్హులను పక్కన పెట్టి ఉన్నవారికి, బీఆర్ఎస్ నాయకులకు ఇళ్లు కేటాయించారని స్థానికులు ఆయనతో ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ షాతెల్లి రాజు, అనుబంధ సంఘాల నాయకులు హరీందర్ రెడ్డి, హనుమా రెడ్డి, గూటం విష్ణు, అవినాష్, అరవింద్, కిరణ్, రాజు పాల్గొన్నారు.

అభివృద్ధి జరిగింది కాంగ్రెస్ పాలనలోనే



ప్రజలతో ముచ్చటిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

తరిగొప్పుల: రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది.. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరింది కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అని మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని బొంతగట్టు నాగారం, బొత్తలపర్రె, అంకుషాపూర్, సోలిపూర్, పోతారంతో పాటు పలు గిరిజన తండాల్లో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేయడంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆరితేరాడన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేసీఆర్ విఫలమయ్యాడని ధ్వజమెత్తారు. గాదె మోహన్‌రెడ్డి, గంగం నర్సింహారెడ్డి, వగల బోయిన యాదగిరి, ముడావత్ సంపత్‌నాయక్, మూడికె కుమార్, మూల రాములు, దామెర లూకా, ఎర్రవెల్లి పోషయ్య, ఎండీ యాకూబ్, బట్టు మహేందర్‌రెడ్డి, ఎర్ర సిద్ధులుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

- డీఐఈఓ భైరి శ్రీనివాస్



దుస్తులు చూపుతున్న విద్యార్థులు

జనగామ :విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని డీఐఈఓ భైరి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ ఏరియా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటర్ పరీక్షల్లో జనగామ జిల్లా మొదటి స్థానంలో నిలిచే విధంగా విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. అనంతరం దాత గజ్జి మధు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. అలాగే మలబార్ గోల్డ్ ప్రతినిధులు జినాయుద్దీన్, వంశీ, గణేష్‌ను సైతం కళాశాల అభ్యున్నతిలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల, కళాశాల డెవలప్‌మెంట్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, ఇంటర్ పరీక్షల కమిటీ సభ్యుడు ఆంజనేయరాజు, లలిత, సీడీసీ సభ్యులు సీహెచ్ శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ పండుగలో పుట్టకమ్మే తంతు



బోనంతో బయలుదేరిన కులపెద్దలు

లింగాలఘణపురం: మండల కేంద్రంలో దళిత సామాజిక వర్గానికి చెందిన వారంతా ఎల్లమ్మ పండుగ ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం పుట్టకమ్మే తంతు నిర్వహించారు. కులపెద్దమనిషి ఇంట్లో నుంచి డప్పులు, డోలు వాయిద్యాలతో బోనం తీసుకెళ్లి గ్రామ సమీపంలోని అడవిలోనికి వెళ్లి పుట్టకమ్మారు. కార్యక్రమంలో కులపెద్దలు రాగల్ల సాయిలు, గట్టగల్ల మహేందర్, కమిటీ సభ్యులు కుంటి బీమయ్య, గట్టగల్ల పెద్దరాజయ్య, రాగల్ల సూరాయనారాయణ, జి.నర్సయ్య, పి. నరేశ్, జీ. సంజీవ, ఎస్.లక్ష్మయ్య, ఎం. జహంగీర్, లక్కపెల్లి శంకర్ పాల్గొన్నారు. 14న బోనాలతో పాటు ఎల్లమ్మ కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

ఎల్లమ్మ తల్లికి బోనాలు



బోనంతో వెళ్తున్న ఎమ్మెల్యే రాజయ్య



వేడుకల్లో పాల్గొన్న కడియం శ్రీహరి

- పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లులో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ప్రతిష్ఠించిన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నెత్తిన బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశానికి ప్రధాని కావాలని రాష్ట్రానికి కేటీఆర్ సీఎం కావాలని రేణుక ఎల్లమ్మ తల్లికి మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, ఉప సర్పంచ్ నాయిని నరేష్, గౌడ సంఘం అధ్యక్షుడు నాయిని యాదగిరిగౌడ్, గద్దం రాజు, పులి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కడియం ప్రత్యేక పూజలు

ఉప్పుగల్లు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ వేడుకల్లో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు.

సఫాయి కార్మికుడు బాబుది ప్రభుత్వ హత్యే



రఘునాథపల్లి: బాబు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ మల్లేష్ తదితరులు

రఘునాథపల్లి: సఫాయి కార్మికుడు బాబుది ప్రభుత్వ హత్యే అని వెల్ది గ్రామ సర్పంచ్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లాలోని బీబీపేట సఫాయి కార్మికుడు బాబు పంచాయతీ కార్యాలయంలో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. సోమవారం వెల్ది గ్రామ పంచాయతీ వద్ద ఆయన పంచాయతీ సిబ్బందితో కలిసి బాబు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నాలుగు నెలల పాటు వేతనాలు ఇవ్వక పోవడంతో కుటుంబం గడవక బాబు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. కారోబార్ కొయ్యడ భిక్షపతి, ఆరెల్ల అయోధ్య, కొయ్యడ వంశి, పులి లలిత, ఎల్లయ్య, భిక్షపతి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జఫర్‌గఢ్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి రాజు, ఠాకుర్ వివేక్‌సింగ్ మాట్లాడారు. కామారెడ్డి జిల్లాలో పంచాయతీ కార్మికుడు కొంగరి బాబు నాలుగు నెలలుగా వేతనాలు అందక ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నట్లు తెలిపారు. క్రాంతికుమార్, లక్ష్మారెడ్డి, సారంగపాణి, అశోక్, నవీన్, నర్సింగం, మల్లేశం పాల్గొన్నారు.

విజయవంతంగా పూర్తి చేయాలి



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, ఆలయ చైర్మన్



కొడకండ్ల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

చిల్పూరు: కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండలంలోని పల్లగుట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యాన నిర్వహించి ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీఓ మధుసూదన్, ఆర్ఐ శ్రీనివాస్, సర్పంచ్ బొట్టు మానస, ఉప సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం

జనగామ రూరల్: అంధత్వ నివారణే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. మండలంలోని శామీర్‌పేటలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించే కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంపత్‌కుమార్, ఇన్‌చార్జ్ సర్పంచ్ స్వరూప, నాయకులు డానియల్, నిమ్మల స్వామి, ఉప్పలయ్య, ప్రసాద్, అఖిల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కొడకండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జ్యోతి, సర్పంచ్ ధరావత్ మహేష్‌నాయక్ కోరారు. మైదం చెరువుతండలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ రజనీకాంత్, ఉప సర్పంచ్ నరేష్, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనునాయక్, కార్యదర్శి రత్నమాల, వైద్య సిబ్బంది కళ్యాణి పాల్గొన్నారు.

మన్‌సాన్‌పల్లిలో..

బచ్చన్నపేట: దృష్టిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పంజాల తార శ్రీధర్‌గౌడ్ అన్నారు. మండలంలోని మన్‌సాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె సోమవారం ప్రారంభించి మాట్లాడారు. మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ సంతోష్

రఘునాథపల్లి: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ సీఐ సంతోష్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సైబర్ నేరగాళ్ల మోసాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మొబైల్ నంబర్‌కు లాటరీ వచ్చిందని, లోన్లు ఇస్తామంటూ మెసేజ్‌లు పంపి వివరాలు సేకరించి ఖాతాల నుంచి డబ్బులు కాజేస్తారన్నారు. ఫోన్, ఇంటర్‌నెట్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా మోసపోతే వెంటనే సైబర్ ట్రోల్ ఫ్రీ నంబర్-1930కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్స్ రాజ్‌కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్

కొడకండ్ల: విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఏ గ్రేడ్ వచ్చేలా కృషి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ సూచించారు. సోమవారం మొండ్రాయి, రంగాపురం, కస్తూరిబా, మోడల్ స్కూల్స్‌ను ఆయన తనిఖీ చేసి పాఠ్యాంశాల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నాడు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ గ్రేస్‌కే జీయారాణి, ఎంఆర్సీ సిబ్బంది వెంకటేశ్వర్లు, జ్ఞానానందం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



ఎంపీడీఓను సన్మానిస్తున్న ఎంపీఓ తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా జఫర్‌గడ్ ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి సోమవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఘన్‌పూర్ రెగ్యులర్ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన డి.కుమారస్వామి గత ఏడాది ఆగస్టు 2న ఏసీబీ అధికారులకు పట్టుబడగా అనంతరం చిల్పూరు ఎంపీడీఓ కృష్ణ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా వచ్చారు. అయితే ఆయన అయిష్టంగా విధులు నిర్వహించారు. ఇటీవల అతను సెలవుపై వెళ్లగా ప్రస్తుతం ఘన్‌పూర్‌కు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా జఫర్‌గడ్ ఎంపీడీఓ శ్రీధర్‌స్వామికి జెడ్పీ అధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, సోమవారం బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌స్వామికి ఎంపీఓ సుధీర్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు తిరునగరి శ్రీకాంత్, అశ్విన్‌రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరూ నిబంధనల మేరకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

[illegible] Majjiga Naveen Reddy, S/o. Venkat Ram Reddy, R/o. H.No. 9-70, Jagadevpur, Jagadevpur Mandal, Medak District [illegible]

PROPERTY ADDRESS: Chinnaramcherla Village, In survey No. 161/D, 161/A1, 203/A, 203/B, 204/A, 203/C, and 203/D, Plot No. 448, Extent 120-00 Sq. Yds. Equivalent to 100-32 Sq.mts. ఉత్తరం: 25' wide Road, దక్షిణం: Plot No. 511, తూర్పు: Plot No. 449, పడమర: Plot No. 447.

Sd/- Y. CHANDRA RUSHI, B.Sc., L.L.B.
Advocate
1-2-273, Opp: Court Building, Brundavan Colony, JANGAON, Dist: Jangaon, Cell: 9848430926

సంక్షిప్త సమాచారం

పరామర్శ

జఫర్‌గఢ్: తీగారం గ్రామానికి చెందిన కలకోట నిశాంత్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య పార్టీ బృందంతో కలిసి బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

సంతాపం

చిల్పూరు: పల్లగుట్ట గ్రామ సర్పంచ్ బొట్టు మానస భర్త నరేందర్(32) సోమవారం సాయంత్రం హఠాన్మరణం చెందాడు. సోమవారం మధ్యాహ్నం కాజీపేట ఫాతిమా ఉత్సవాలకు హాజరై ఇంటికి వచ్చిన ఆయన నొప్పిగా ఉందంటూ చెబుతూనే ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, ఎంపీపీ సరిత, ఎంపీడీఓ పులుగు వేణుగోపాల్‌రెడ్డి సంతాపం తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

జనగామ రూరల్: సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు చెప్యాల ప్రసాద్, నీలం కొర్నెలీయస్ దాతల సాయంతో సోమవారం స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించారు.

ప్యాడ్‌లు, పెన్నులు అందజేత

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాలల్లోని తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు సోమవారం ఎంఈఓ గంట రవీందర్ ప్యాడ్లు, పెన్ను, పెన్సిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఏఎంఓ శ్రీనివాస్, ఎంఎస్ఓ గ్రేస్‌కేజీయారాణి, నర్సయ్య, వెంకటాద్రి పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

పాలకుర్తి టౌన్: మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పాలకుర్తి, కొడకండ్లలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు సోమవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. నర్సయ్య, రణధీర్, బాలునాయక్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

జఫర్‌గఢ్: విద్యార్థులు చదువులో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆవోపా మండల శాఖ అధ్యక్షుడు అంచూరి సురేష్ అన్నారు. టీబీతండాలోని మా ఇల్లు ప్రజాధరణ అనాథ ఆశ్రమంలో బెలిదె దశరథం జ్ఞాపకార్థం అతని కుమారుడు, కుమార్తె వినయ్, వైష్ణవి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సోమవారం అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జనగామ :
9951602871
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి.సత్యం (S.R) : 8008671692 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R) : 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O) : 9032782191